## ఇళ్ల నిర్మాణాల కోసం ప్రత్యేక విద్యుత్

ప్రజాశక్తి-తాళ్లపూడి

మండలంలోని వివిధ గ్రామాల్లో జగనన్న ఇళ్ల నిర్మాణాల కోసం గుర్తించిన లేఅవుట్లలో నీరు తదితర మౌలిక వస్తువుల కోసం రూ.24 లక్షల ఖర్చుతో ప్రత్యేక విద్యుత్తు లైను ఏర్పాటు చేసినట్లు ట్రాన్స్ కో ఇఇ వీరభద్రరావు తెలిపారు. మండలంలోని పెద్దేవం, గజ్జరం, అన్నదేవరపేట లే అవుట్లలో బోర్లు వేసిన ప్రాంతంలో చేస్తున్న విద్యుత్ పనులను శనివారం ఇఇ పరిశీలించారు. ఆయన వెంట ఎఇ సిహెచ్.వెంకట్రావు ఉన్నారు.

పనులను పరిశీలిస్తున్న అధికారులు

# అక్రమంగా ఇసుక తవ్వకాలు, రవాణా

- జగనన్న కాలనీల పేరుతో దోపిడీ
- అరికట్టడంలో యంత్రాంగం విఫలం

ప్రజాశక్తి - సీతానగరం

గతంలో బంగారం కొనుక్కుని దాచుకునే వాళ్ళం, ప్రస్తుతం బంగారం లాంటి ఇసుకను అక్రమంగా డంప్ చేసి దాచుకుంటున్నారు ఇసుక మాఫియా. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఇసుక మాఫియాను అరికట్టాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నూతన ఇసుక పాలసీ విధానం తీసుకు వచ్చింది. అవసరం ఉన్న ప్రతి ఒక్కరు సంబంధిత వెబ్‌సైట్ ద్వారా ఇసుక బుక్ చేసుకొనేలా ప్రభుత్వం సూచించిన వాహనం ద్వారా సంబంధిత కస్టమర్‌కు అందించేవారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయంతో పాటు ఆయా ప్రాంత ప్రజలకు ఉపాధి దొరుకుతోంది. కానీ జిల్లాలోని సీతానగరం మండలం మునికూడలి ఇసుక ర్యాంపులో అక్రమార్జనే ధ్యేయంగా అలవాటు పడిన కొందరు రాత్రీ పగలూ తేడా లేకుండా ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. గ్రామానికి దగ్గరగా ఉండటంతో అక్రమంగా తవ్వకాలు సాగించి ఇసుక తరలిస్తున్నారు.

కొంతమంది ఇసుక లారీ యజమానులు ఒక టీముగా ఏర్పడి పగలూ రాత్రి సమయంలో కాపలా కాస్తూ ఇసుకను దగ్గరలోని ఖాళీ స్థలాలలో డంప్ చేసి అనంతరం దాన్ని అక్రమంగా తరలిస్తూ ప్రతి రోజూ రూ.లక్షలు దండుకుంటున్నారు. ఈ విధంగా ప్రభుత్వ ఆదాయానికి ప్రతి నెలా రూ.కోట్లల్లో గండి కొడుతున్నారు. సీతానగరం మండల పరిధిలో నిత్యం వందల ట్రిప్పుల లారీల ఇసుక దోచేస్తున్నారు. దళారీ వ్యవస్థ ఏర్పాటై, కస్టమర్లని ఆన్‌లైన్‌లో ఇసుక బుక్ చేసుకోకుండా వారిని తప్పుదోవ పట్టిస్తూ ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటే మంచి ఇసుక రాదంటూ, తామైతే మంచిది సరఫరా చేస్తామంటూ వారికి మాయ మాటలు చెప్తూ ఇసుక అక్రమ రవాణా వైపు మొగ్గు చూపేలా చేస్తున్నారు. దీంతో ఆగకుండా కొంత మంది లారీల యజ మానులతో మాట్లాడి ఆన్‌లైన్ లేకుండా బ్లాక్ మార్కెట్ ద్వారా ఇసుక తరలిస్తూ ఆన్‌లైన్ విధానానికి గండి కొడుతున్నారు.

అనుమతి లేకుండా యంత్రాలతో తవ్వకాలు

**జగనన్న కాలనీల పేరుతో దోపిడీ**

జగనన్న కాలనీలకని చెప్పి వందల ట్రిప్పులు పక్కదారిలో తరలించేందుకు పోతున్నా రెవెన్యూ అధికారులు ఇసుక మాఫియాపై చర్యలు చేపట్టడం లేదు. అక్రమ ఇసుక ర్యాంపు నిర్వాహణపై ఫోన్ చేసినా స్పందించడం లేదని పలువురు అంటున్నారు. అక్రమ ఇసుక రవాణా చేసే ట్రాక్టర్లపై, లారీల విషయమైన ఎన్నిసార్లు స్థానికులు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యమనే చెప్పాలి. ఇసుక లారీలను కట్టడి చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మండలంలో ఉన్న మూడు ఇసుక ర్యాంపులలో అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగేందుకు చకచకా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా వారిలో ఎటువంటి చలనం లేదంటూ స్థానిక గ్రామస్తులు కొందరు బహిరంగంగానే వాపోతున్నారు. ఇసుక ర్యాంపులలో అక్రమ ఇసుక రవాణా అవుతుందని కొన్ని సంవత్సరాలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు మొర పెట్టుకున్నా కూడా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది.

**చూసీ చూడనట్టు వదిలేస్తున్న అధికారులు**

అక్రమ ఇసుక మాఫియా జరుగుతున్నట్లు స్థానిక అధికారులకు ఫిర్యాదులు ఇచ్చినా కూడా వారు సకాలంలో స్పందించడం లేదని ఫిర్యాదులు చేసినా ఫలితం లేదంటున్నారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా కూడా ఎటువంటి ప్రయోజనం లేదని, ఇసుక అక్రమ రవాణాను ఫోటోలు తీసి వాటిని అధికారులకు పంపినా కూడా ఇసుక మాఫియాపై ఎటువంటి చర్యలు తీసుకునే ప్రయత్నం కూడా చేయడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన కొందరు అధికారులు అక్రమ ఇసుక, భూతగాదాలతో బదిలీ కావడంతో ప్రస్తుతం ఉన్న అధికారులు అక్రమ ఇసుక మాఫియా వైపు కన్నెత్తి కూడా చూడడం లేదనే విమర్శలు లేకపోలేదు. తమకు ఎందుకు తలనొప్పి అనే విధంగా దీంట్లో తలదూర్చడం లేదంటూ మరికొందరి ఆరోపణ.

**కేసులు పెట్టినా మారని ఇసుక మాఫియా**

గతంలో మాదిరిగానే అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై కేసులు, బైండోవర్లు చేసినా కూడా వారిలో కొంతైనా మార్పు రాలేదనే అంటున్నారు. దొరికిన ట్రాక్టర్లు, లారీలు పదే పదే దొరకడం వారికి పెనాల్టీ రాసి పంపడంతో వారికి అదొక అత్తారిల్లుగా మారిపోయింది. మూడు పూలు, ఆరు కాయలుగా సాగుతున్న వారి అక్రమ ఇసుక మాఫియా ముఠాకు ఇలా సులువుగా పెనాల్టీలు కట్టి బయటపడుతూ, తిరిగి అదే పని చేస్తున్నారు. అలా కాక అక్రమంగా ఇసుక తరలిస్తూ పట్టుబడిన వాహనాలను సీజ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటేనే అక్రమ ఇసుక తవ్వకాలకు అడ్డుకట్ట వేయవచ్చని ప్రజాసంఘాలు, పర్యావరణ వేత్తలు కోరుతున్నారు. ఏది ఏమైనా మునికూడలి గ్రామంలో జరుగుతున్న అక్రమ ఇసుక మాఫియాకు ఇప్పటికైనా అధికారులు చెక్ పెడతారా లేక అధికారులు చోద్యం చూస్తూనే ఉంటారా. అక్రమార్కుల ఆట కట్టించే రోజులు దగ్గరలోనే ఉన్నాయా వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

నదీ గర్భానికి తూట్లు పొడుస్తూ నిర్మించిన ర్యాంపు

### మండలంలో ర్యాంపులకు అనుమతి ఇవ్వలేదు

సీతానగరం మండలంలో ఇప్పటికీ ఒక ఇసుక ర్యాంపుకు కూడా అనుమతి ఇవ్వలేదు. ఒకటి రెండు ఇసి అనుమతి కోసం దరఖాస్తులు వచ్చాయి. పరిశీలనలో ఉన్నాయి. తహశీల్దారు ఆధ్వర్యంలో మాత్రం జగనన్న కాలనీలకు ఇసుక సరఫరా చేస్తున్నారు.

**- మొగలి విష్ణువర్ధనరావు, ఎడి, మైన్స్, రాజమహేంద్రవరం.**

ధర్నాలో మాట్లాడుతున్న అరుణ్

# అనంతబాబును పదవి నుంచి తొలగించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి, నిడదవోలు

ఎంఎల్‌సి అనంతబాబు బెయిల్ రద్దు చేయాలని, దళితుని చంపిన వారికి ఊరేగింపులు సిగ్గుచేటని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ విమర్శించారు. దళిత యువకుడు సుబ్రహ్మణ్యాన్ని అత్యంత కిరాతకంగా హత్య చేసి శవాన్ని డోర్ డెలివరీ చేసిన వైసిపి ఎంఎల్‌సి అనంతబాబు బెయిల్ రద్దు చేసి నిందితుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత ,ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి అరుణ్ మాట్లాడుతూ అనంత బాబు తన మాజీ డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని అత్యంత కిరాతకంగా హత్య చేసి తనే హత్య చేశాను అని ఒప్పుకున్నాక 7 నెలలు తర్వాత బెయిల్‌పై సెంట్రల్ జైల్ నుంచి కాన్వాయ్‌తో బయటకు రావటం కొంతమంది శ్రేణులు స్వాగతం చెప్పటం చూస్తే ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం బెయిల్ రావటానికి సహకరించినట్లు తెలుస్తోందన్నారు. ప్రభుత్వం దళితుల పట్ల అమానుషంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. వెంటనే బెయిల్ రద్దు చేసి తిరిగి జైల్‌లు పంపేలా ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకావాలన్నారు. వైసిపి ప్రభుత్వానికి దళితులు గత ఎన్నికల్లో బ్రహ్మరథం పట్టారని, అధికారంలోకి వచ్చాక దళితులపై గతంలో ఎన్నడూ లేనివిధంగా దాడులు, అత్యాచారాలు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని అన్నారు. దీనికి వ్యతిరేకంగా అందరూ ఐక్యంగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జువ్వల.రాంబాబు, సిఐటియు నాయకులు బి.రాజులోవ, పవన్, దళిత సంఘాల నాయకులు కోరుకొండ చిరంజీవి, లాజర్ వైరాల అప్పారావు, జార్జ్ ఎంటోని, ఎకె.సంజీవరావు, సుబ్బారావు, సానబోయిన. రామారావు, జోజి తదితరులు పాల్గొన్నారు. నిడదవోలులో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చౌక్ వద్ద దళిత సంఘాల జెఎసి ఆధ్వర్యంలో అనంత బాబు దిష్టి బొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జెఎసి కన్వీనర్, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జువ్వల రాంబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం దళితుల పట్ల అమానుషంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కెఎన్‌పిఎస్ నాయకులు గెడ్డం రవీంద్రబాబు మాట్లాడుతూ అనంత బాబుతో రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. దళిత ప్రజా వేదిక నాయకులు చోళ్ల రాజు, మహాసేన నాయకులు ప్రకాష్, బిఎస్‌పి నాయకులు అంబటి పుల్లారావు, రైతు సంఘం నాయకులు నల్లా నాగరాజు, ఆర్‌పిఐ నాయకులు పెనుమాక డేవిడ్ రాజు, టి.నాని, మణి కుమార్ పాల్గొన్నారు.

# పలువురికి మానవత ఆర్థిక సాయం

ప్రజాశక్తి -దేవరపల్లి

అనారోగ్యంతో బాధ పడుతున్న పత్రికా విలేకరి పల్లెకొండ వినోద్ కుమార్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రూ.ఐదు వేలు ఆర్థిక సహాయం అందజేసింది. బలుసు సత్యనారాయణ, పల్లికొండ వినోద్ కుమార్‌కు రూ.మూడు వేలు వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. దేవరపల్లి గ్రామానికి చెందిన బి.టెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థి కాళిదాసు శంకర్ వివేక్ ఫీజు నిమిత్తం రూ.ఐదు వేల ఆర్థిక సహకారం అందజేశారు. మానవతా సంస్థ అధ్యక్షులు బండి సూరి ప్రకాశరావు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, ఆర్థిక సహకారం వంటివి చేయడం మానవత లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల చైర్మన్ జిల్లా కమిటీ సభ్యులు కేశిరాజు రాజకుమార్, సలహాదారు పప్పు వెంకట రామారావు, ఉండవల్లి కృష్ణారావు, ఆచంట సుభాష్ చంద్రబోస్, మాధవరపు నాగేశ్వరరావు,. నల్లమాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లను సత్వరం నిర్మించుకోవాలి

ప్రజాశక్తి-తాళ్లపూడి

ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం జగనన్న ఇళ్ల పేరుతో ఇచ్చిన స్థలాల్లో లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ కె.మాధవీలత అన్నారు. మండలంలోని అన్నదేవరపేట శివారు సూరయ్యపేటలో లేఅవుట్లను కలెక్టర్ శనివారం పరిశీలించారు. నడిపూడి పార్వతి అనే లబ్ధిదారునికి సంబంధించిన ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ తాము నివసిస్తున్న ప్రాంతానికి దూరంగా ఇళ్ల స్థలాలు కేటాయించారని, అంతేకాక ఈ లేఔట్ల వద్ద మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని, వీటికి తోడు ఈ లేఔట్లకు దగ్గరలోనే భూమి లోపల నుంచి గ్యాస్ పైప్ లైన్ వెళ్ళిందని చెప్పారు. దగ్గరలోని అనేక ఫ్యాక్టరీల్లో భవిష్యత్తులో పొల్యూషన్ సమస్య ఎదుర్కొనే అవకాశం ఉందని పలువురు మహిళలు తమ సమస్యలను కలెక్టర్ వద్ద ఏకరువు పెట్టారు. లబ్ధిదారుల నుంచి వచ్చిన అనుమానాలను వెన్న కలెక్టర్ వాటిని నివృత్తి చేశారు. ఒంటరి మహిళలను గ్రూపుగా ఏర్పాటు చేసి ప్రభుత్వమే ఇల్లు కట్టించి ఇచ్చే విధంగా బాధ్యత తీసుకుంటుందని వివరించారు. మౌలిక వసతులు అన్ని కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట కొవ్వూరు ఆర్‌డిఒ మల్లిబాబు, గృహ నిర్మాణ శాఖ పీడీ తారాచంద్, డిఇ శ్రీనివాస్, ఎఇ సుబ్బరాజు, ట్రాన్స్ కో ఇఇ వీరభద్రరావు, ఎఇ సిహెచ్.వెంకట్రావు, తహశీల్దారు రాధిక, ఎంపిడిఒ రాజశేఖర్, జెడ్‌పి వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ పాల్గొన్నారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని రంపయర్రంపాలెం గ్రామంలో జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు ఆదేశాల మేరకు ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు, జెడ్‌పిటిసి దాసరి శ్రీరంగ రమేష్, వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు దేవి సెంటర్ సమీపంలో ఎంఎంపి పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణనికి నాడు-నేడు నిధులతో శంఖుస్థాపన చేశారు. వెంకటేశ్వర చెరువు వద్ద ఉన్న కైలాస భూమిలో ఎంపిపి నిధులుతో అభివృద్ధి పనులకు, ఎంపిపి నిధులతో ఎస్‌సి కైలాస భూమిలో విశ్రాంతి భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్త పాటి చిన్నబ్బాయి మాజీ సర్పంచ్ తొట్ట సత్య నారాయణ, దంగేటి వెంకటరత్నం, పి.సత్యా నందం, ఇమ్మాన్యుయేలు, బి.ప్రశాంత్, బి.రాజు, వి.ప్ర సాద్, బి.వెంకట్రావు, జి.రాంబాబు, ఎన్.శ్రీ కాంత్, ఎస్.ఎరకయ్య, చిన్నిబాబు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-నిడదవోలు

సాంఘిక సంక్షేమ శాఖ నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలిపె ఆశీర్వాదం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ సిబ్బందిలో చాలామందికి ఆరు నెలలుగా జీతాలు లేవని, సాంకేతిక లోపాలు సాగుగా చూపించి తమ పొట్టలు కొడుతున్నారని చెప్పారు. ఆ లోపాలు సరి చేయడానికి ఆరు నెలలు పడుతుందా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయంగా రావాల్సిన డిఎలు, జిపిఎఫ్‌లు తదితరు బిల్లులు రావడం లేదని, వాటి మీద కూడా ప్రభుత్వం దృష్టి పెట్టలేదని డిమాండ్ చేశారు.

# భూ యజమానికి ప్రభుత్వం పూర్తి భరోసా

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాష్ట్రంలో రైతాంగానికి భూ రక్షణ భరోసాను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కల్పిస్తూ చేపట్టినదే 'వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు-భూ రక్ష పథకం' అని రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్ రామ్ వివరించారు. శనివారం బొమ్మూరు సచివాలయం-1 ప్రాంగణంలో ' జగనన్న భూ హక్కు పత్రాలను' ఎంపీ భరత్, వైసిపి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి ముందు నుంచి సుమారు వందేళ్ల తరువాత గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వ్యవసాయ గ్రామ కంఠం స్థిరాస్తుల సర్వేను సిఎం జగన్ ఒక మహాయజ్ఞంలా నిర్వహించడం ఎంతో గొప్ప విషయమన్నారు. దళారీ వ్యవస్థకు స్వస్తి పలుకుతూ, పారదర్శకంగా నిష్పక్షపాతంగా అవినీతికి తావులేని రీతిలో ఈ కార్యక్రమానికి సిఎం జగన్ శ్రీకారం చుట్టారన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారి మన రాష్ట్రంలోనే కార్స్ టెక్నాలజీ వినియోగంతో అస్తవ్యస్తంగా ఉన్న రికార్డులను సచ్చీకరణ, వాస్తవంగా ఉన్న భూమి విస్తీర్ణం ప్రకారం రికార్డుల తయారు చేస్తున్నట్టు చెప్పారు. ఈ పథకంతో భూ యజమానులు తమ భూములపై వేరొకరు సవాల్ చేయడానికి వీలులేని శాశ్వత హామీ, భూ వివాదాలు తగ్గుముఖం పడతాయని ఎంపీ పేర్కొన్నారు. ఈ పథకంపై రైతులకు గ్రామ సచివాలయ సిబ్బంది అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాజమండ్రి రూరల్ పరిధిలో ఈ కార్యక్రమం రాజావోలు జరిగిందని, ఇప్పుడు బొమ్మూరులో రైతులకు భూహక్కు పత్రాల పంపిణీ జరుగుతోందన్నారు. బొమ్మూరు గ్రామంలో 178 మంది రైతులకు ఈ భూహక్కు పత్రాలు పంపిణీ చేయబోతున్నట్లు ఎంపీ భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు చిన్నారావు, ఎంపిడిఒ రత్నకుమారి, గ్రామ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, వైసీపీ నేతలు సోమన శ్రీను, అను, రాజేష్, రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పత్రాలందిస్తున్న ఎంపీ భరత్

# పెన్షనర్స్ సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-చాగల్లు

ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా కృషి చేయాలని పలువురు కోరారు. స్థానిక అంబేద్కర్ రీడింగ్ భవనంలో శనివారం సంఘం మండల అధ్యక్షులు కోడినాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహిచారు. గ్రామపంచాయతీ సర్పంచ్ మనశ్శాంతి పాల్గొని మాట్లాడారు. పెద్దల సమావేశంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగ సంఘ భావన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పెన్షనర్స దినోత్సవం సందర్భంగా సంఘంలోని ఇద్దరు సీనియర్ సంఘ సభ్యులను ఘనంగా సత్కరించారు. అనంతరం సేవా కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలోని వివిధ సమస్యల్లో ఉన్న వారిని గుర్తించి నాగేశ్వరావు ఆధ్వర్యంలో వారి వద్దకు వెళ్లి నగదు సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి కెఎస్ఎన్.మూర్తి, కోశాధికారి ఆత్కూరి రామారావు, ఉపాధ్యక్షుడు డేగల నాగేశ్వరరావు, సభ్యులు వెత్సా గంగాధర్, డి.నాగేశ్వరరావు, బచ్చు వెంకటరత్నం, పి.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెచ్చుమీరుతున్న వైసిపి అరాచకాలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఉమ్మడి గుంటూరు జిల్లా మాచర్లలో శుక్రవారం టిడిపి నాయకుల మీద, కార్యకర్తల మీద అధికార వైసిపి గూండాలు చేసిన దౌర్జన్యకాండ రాష్ట్రంలో సాగుతున్న దుర్మార్గ అరాచక పాలనకు పరాకాష్ట అని గుడా మాజీ చైర్మన్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు. శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం దౌర్జన్యకాండ జరుగుతున్నంత వరకూ నిమ్మకు నీరెత్తినట్లు కిమ్మనకుండా ఉండి అంతా అయిపోయాకా దెబ్బలు తిని ఆస్తులు కోల్పోయిన తెలుగుదేశం నాయకుల మీద కేసులు పెట్టే ప్రయత్నాలు చేయడం, సంఘీభావం తెలుపబోయిన నాయకులను ఎక్కడికక్కడ అరెస్టుల చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అవుతుందని పేర్కొన్నారు. వైసిపి పాలన పట్ల ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి జ్వాలల నేపథ్యంలో తిరిగి అధికారంలోకి రాలేమన్న నిస్పృహతోనే ఇటువంటి దుర్మార్గాలకు వైసిపి నాయకులు పాల్పడుతున్నారన్నారు.

## రేపు సీతానగరం మండల సమావేశంల

ప్రజాశక్తి - సీతానగరం

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గుర్రాల జ్యోత్స్న అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపిడిఒ కె.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అభివద్ధి కార్యక్రమాలు, ఇతర అంశాలపై చర్చిస్తారని తెలిపారు. సంబంధిత అన్ని శాఖల అధికారులూ పూర్తి సమాచారంతో సోమవారం 3 గంటలకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న అన్ని పంచాయతీ సర్పంచ్‌లు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల అధ్యక్షులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, మండల ప్రాదేశిక గౌరవ సభ్యులు పాల్గొనాలని కోరారు.

## ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహనా కార్యక్రమం

ప్రజాశక్తి - దేవరపల్లి

శనివారం శ్రీ చైతన్య స్కూల్ దేవరపల్లి వారు నిర్వహించిన స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఈ నెలకు సంబంధించి ట్రాఫిక్ రూల్స్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మెలకువలు గూర్చి అలాగే అతివేగం వల్ల జరిగే ప్రమాదాల గూర్చి తెలియజేస్తూ విద్యార్థులు నినాదాలతో స్కూల్ ప్రాంగణం నుండి బస్టాండ్ వరకు ప్ల కార్డ్స్ తో ర్యాలీగా వెళ్లి హెల్మెట్ ధరించని వాహనదారులకు తమకోసం తమ కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారని సంకేతంగా గులాబీ పువ్వులను ఇస్తూ హెల్మెట్ ధరించమని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో చైతన్య స్కూల్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్టూ'నిజం'

సమావేశంలో మాట్లాడుతున్న డార్విన్

# అర్హులైన వారిని ఆశాలుగా తీసుకోవాలి

ప్రజాశక్తి-చాగల్లు

అర్హులైన వారిని ఆశా వర్కర్లుగా తీసుకోవాలని జిల్లావ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద శనివారం నిరసనలు తెలిపారు. సంఘం రాష్ట్ర నాయకులు కె.పోసమ్మ మాట్లాడుతూ, ఆశాలు 14 సంవత్సరాలుగా పారితోషికాలతో పని చేశారన్నారు. ప్రభుత్వం వారికి గౌరవ వేతనం ఇస్తూ ప్రభుత్వ ఉద్యోగులు అని రిటైర్మెంట్ ఇచ్చి ఎటువంటి బెనిఫిట్స్ ఇవ్వకుండా ఇంటికి పంపే పని చేస్తున్నారని చెప్పారు. ఆశాలు కోవిడ్ విధుల్లో ఒత్తిడికి గురై అనారోగ్యాల పాలై మరణించార్నన్నారు. ఆశాల పోస్టుల భర్తీ విషయంలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు అర్హత కల్పించాలని అనేక సందర్భాలలో వినతి పత్రాలు ఇచ్చామన్నారు. జిల్లాలో 53 పోస్టులు ఖాళీ ఉంటే కేవలం 23 పోస్టులు భర్తీ చేశారన్నారు. ఆశాల పోస్టుల భర్తీ విషయంలో అధికార యంత్రాంగం జోక్యం చేసుకొని మెరిట్ లిస్టు ప్రకారమే ఆశాలుగా తీసుకోవాలని, చనిపోయిన, రిటైర్ అయిన వారి కుటుంబాల్లో వారికి అవకాశం ఇవ్వాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న డార్విన్

# గైట్‌లో యుసిబి స్నాతకోత్సవం

ప్రజాశక్తి-రాజానగరం

గైట్ ఇంజినీరింగ్ కళాశాల్లో యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా బర్కిలీ గ్రాడ్యేయేషన్ ఉత్సవం కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ కె.శశికిరణ్‌వర్మ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. దీనిలో యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలోని ఫర్ కోపరేటివ్ ఇన్నోవేషన్ ఎగ్జిక్యూటివ్ గార్‌వుడ్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ సాల్మన్ డార్విన్ మాట్లాడుతూ యూనివర్సిటీ ఆఫ్ బర్కిలీ భారతదేశంలో గైట్ ఓపెన్ ఇన్నోవేషన్‌పై తొలిసారి అవగాహన ఒప్పందం చేసుకున్నామన్నారు. కళాశాల డైరెక్టర్ శశికిరణ్‌వర్మ మాట్లాడుతూ భారతదేశంలో పారిశ్రామికవేత్తల అవసరం ఎంతో ఉందన్నారు. రానున్న రెండు మూడేళ్లలో మన దేశం ప్రపంచంలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలా మారుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో శిరీషబండి, వైఎస్ మైఖేల్, స్వధా అరోరా, డైరెక్టర్ డాక్టర్ పి.సుబ్బరాజు, డాక్టర్ టివి.ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ పిఎంఎంఎస్ శర్మ, డాక్టర్ ఎన్ఎస్ బాబు పాల్గొన్నారు.

దీక్షలకు మద్దతు తెలుపుతున్న మాజీ ఎంపి హర్ష కుమార్

## 22లోగా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు మండలం సుంకరపాలెం బైపాస్‌లో సాయిచంద్ర కాలనీ వాటర్ ట్యాంక్ వద్ద తొలగించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఈ నెల 22వ తేదీ లోపు యథాస్థానంలో ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో 23వ ఛలో సుంకరపాలెం పిలుపునిచ్చి ఆందోళన ఉద్ధృతం చేస్తామని మాజీ ఎంపీ జివి హర్ష కుమార్ హెచ్చరించారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిరసిస్తున్న రిలే దీక్షా శిబిరాన్ని హర్షకుమార్ శనివారం తన మద్దతు దారులతో కలిసి సందర్శించి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ పోరం బోకుగా ఉన్న స్థలాల్లో అన్ని కులాలు కలిసి ఏర్పాటు చేసుకున్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించటం దారుణమన్నారు. ప్రతిపక్ష రాజశేఖర్ రెడ్డి విగ్రహాలు ఏర్పాటు చేసినా పట్టించుకోని అధికారులు అంబేద్కర్ విగ్రహం తొలగించటాన్ని ఆయన తప్పు పట్టారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ కలుగ జేసుకుని విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు, జక్కల ప్రసాద్ బాబు వడ్డీ ఏడుకొండలు దడాల బుజ్జిబాబు, డి.అచ్యుతవీపుడు, విప్పర్తి శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

**దీక్షలకు పూలె వేదిక మద్దతు**

రిలే నిరాహార దీక్షలకు పూలె ప్రజా చైతన్య వేదిక అధ్యక్షులు చీకట్ల నాగేశ్వరరావు మద్దతు తెలిపి మాట్లాడారు. 2019లో సామాజిక స్థలంలో ఎటువంటి కట్టడాలు చేయరాదని బోర్డును ఏర్పాటు చేయారు 2016లో హౌసింగ్ పట్టా ఏ విధంగా ఇచ్చారని ప్రశ్నించారు. తొలగించిన అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి యథా స్థానంలో ప్రతిష్ఠించాలని ఆయన డిమాండ్ చేశారు. శిబిరంలో వేదిక నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

**సామాజిక స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తాం : తహశీల్దార్**

సుంకరపాలెం సాయిచంద్ర కాలనీలో సామాజిక స్థలంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తహశీల్దార్ పోతురాజు తెలిపారు. శనివారం దీక్షా శిబిరాన్ని సందర్శించిన అనంతరం తహశీల్దార్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. వివాదాస్పదమైన స్థలం మాగ్గం సుగుణవతికి చెందిన పట్టా భూమి అని ఆయన తెలిపారు. 2016లో ఆమెకు ప్రభుత్వం పట్టా ఇవ్వడం జరిగిందని తెలిపారు. స్థానికుల డిమాండ్ మేరకు అంబేద్కర్ విగ్రహాన్ని అనువైన సామాజిక స్థలంలో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసు కుంటామని ఆయన స్పష్టం చేశారు. ఆందోళనకారులు చేసిన ఫిర్యాదు పై విచారణ చేసి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామన్నారు.

## ముగిసిన క్లీన్ పెద్దాపురం వారోత్సవాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించిన క్లీన్ ఆంధ్రప్రదేశ్ - క్లీన్ సిటీ అవగాహనా కార్యక్రమాలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ సెంటర్లో విద్యార్థులు పద్యరచన- పరిశుభ్రత వంటి అంశాలపై వీధి నాటికలు, కళారూపాలు ప్రదర్శించారు. అనంతరం మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయిప్రసాద్, కసరబ మహాలక్ష్మి మున్సిపల్ కమిషనర్ జి సురేంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదు రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## గోదారి గలగలలు

# రైతుల కన్నీళ్లు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

తుపాను కారణంగా కురిసిన వర్షాల కారణంగా ఉమ్మడి జిల్లాలో ధాన్యం తడిసిపోయింది. దీంతో సాగు చివరి దశలో రైతులు నష్టాల్లో కూరుకుపోయారు. తుపాను హెచ్చరిక నేపథ్యంలో రైతులు బరకాలు కప్పి తమ దిగుబడులను కాపాడుకునేందుకు చేసిన ప్రయత్నం విఫలమైంది. పంట దిగుబడులు ఒబ్బిడి చేసు కునేందుకు అధికార యంత్రాంగం సౌకర్యాలు కల్పించలేక పోవటం, బరకాలు పూర్తి స్థాయిలో లేక పోవటంతో అనేక చోట్ల ధాన్యం తడిసిముద్దయిందని రైతులు వాపోతున్నారు. కొన్ని చోట్ల బరకాలు కప్పినా ఫలితం లేకపోయింది. ప్రధానంగా అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఈ ప్రభావం ఎక్కువగా ఉంది. సుమారుగా 1200 ఎకరాల్లో వరిచేలు నీట మునిగాయి. తడిసిపోయినట్లు తెలుస్తోంది. అదే విధంగా మరో 10 వేల ఎకరాల్లో పంట సిద్ధమైన చేలల్లో నీరు చేరి పంట మునిగింది. తూర్పుగోదావరి జిల్లాలోనూ ఇబ్బం దులు తప్పలేదు. పంట దిగుబడుల్లో అధికారులు కేవలం 50 శాతానికి మించలేదు. కోతలు పూర్తయినప్పటికీ ధాన్యం కళ్లాలలో ఉండటంతో వర్షానికి తడిసిపోయింది. కొనుగోళ్లలో 65 శాతం కొనుగోలు పూర్తయింది. మిగిలిన 75 వేల టన్నుల ధాన్యం కళ్లాల్లోనే ఉండటంతో ఇబ్బందులు తప్పలేదు. మొలకెత్తిన, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు, రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**వైద్య రంగానికి నకిలీ మకిలి**

జిల్లాలో వైద్య రంగానికి నకిలీ.. మకిలీ అంటుకుంది. డూప్లికేట్ సర్టిఫికెట్లతో గత నాలుగేళ్లుగా రాజమహేంద్రవరంలో వైద్యం చేస్తున్న ఓ నకిలీ వైద్యుని గుట్టు రట్టయింది. దీంతో ఈ వార్త రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. జిల్లాలో అధికార యంత్రాంగం పనితీరుకు కొలబద్దగా మారింది. ఐఎంఏ చొరవతో ప్రభుత్వ ఉన్నతాధికారులు నిర్వహించిన తనిఖీలలో వి. రాజశేఖర్ అనే వైద్యుడు అర్హత లేకుండా వైద్యం చేస్తున్నారని గుర్తించారు. విజయవాడకు చెందిన డాక్టర్ డి. రాజశేఖర్ అనే వ్యక్తి తన ఐడి కార్డుతో రాజమహేంద్రవరంలో ఎవరో వైద్యం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీంతో ఐఎంఏ అధికారులు చేపట్టిన విచారణలో ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. అధికారుల గణాంకాల ప్రకారం కొత్తగా ఏర్పడిన తూర్పుగోదావరి జిల్లాలో ల్యాబొరేటరీలు, మల్టీ, సూపర్ స్పెషాలిటీలు ఆస్పత్రులు అన్నీ కలిపి కేవలం 315 మాత్రమే ఉన్నట్టు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో ఈ సంఖ్యకు రెట్టింపు సంఖ్యలో ఆస్పత్రులు ఉన్నాయి. ఈ నెల 20వ తేదీ వరకూ జరిగే తనిఖీలలో మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశాలున్నాయని తెలుస్తోంది.

**చలి.. పులి..**

జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోవటంతో వణుకు మొదలైంది. ఉదయం.. సాయంత్రం వేళల్లో పొగ మంచు కమ్మే స్తోంది. సాయంత్రం మొదలైన మంచు ఉదయం 8 గంటల వరకూ వీడటంలేదు.గాలిలో తేమ శాతం అధికంగా ఉంటంతో శ్వాసకోశ వ్యాధి గ్రస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరో వైపు చర్మ పొడిబారి సంబంధిత సమస్యలు ఉత్పన్నం అవుతు న్నాయని తెలుస్తోంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, గతంలో కోవిడ్ నుంచి కోలుకున్న వారు ఇబ్బందులు పడుతు న్నారు. ఆస్తమా, బ్రాంకైటిస్, నిమోనియా వ్యాధిగ్రస్తులు తీవ్రత మరింత పెరిగింది. ఉదయం వేళ శరీరానికి వెచ్చదనం కల్పించే దుస్తులు ధరిం చటం, శరీరానికి కావల్సిన స్థాయిలో ద్రావణీర తీసుకోవటం వంటి చిన్న చిన్న జాగ్రత్తలతో ఇబ్బందులను అధిగమించవచ్చని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా పొగ్గళ్లలోనైనే బ్రాంకైటిస్ వచ్చే ప్రమాదం ఉందని వీలైనంత వరకూ దూరంగా ఉంటే మంచిదని హెచ్చరిస్తున్నారు.

**కదం తొక్కిన ఆశా వర్కర్లు**

అధికారుల వేధింపులు, రాజకీయ నాయకుల ఒత్తిళ్లను అరికట్టాలని, తమ సమస్యలను పరిష్కరించాలంటూ పాటు డిమాండ్లు నెరవేర్చాలని చేపట్టిన ఆందోళనలు విజయవంతం అయ్యాయి. కరోనా విపత్కర పరిస్థితులలో సైతం ఆశా వర్కర్లు ప్రజలు అందించిన సేవలు వివిధతేమే. తమ ప్రాణా లను సైతం ఫణంగా పెట్టి కరోనా పరీక్షలు చేసి రోగులను గుర్తించి వైద్యసహాయం అందించారు. ఈ నేపథ్యంలో కరోనా సోకి మృతి చెందిన వారికి ఇప్పటికీ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య రంగంలో అమలు చేస్తున్న అనేక కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకు వెళ్లటంలో ఆశా కార్యకర్తలు కీలకంగా పని చేస్తున్నారు. అటువంటి వారికి ఉద్యోగ భద్రత కల్పించడం, కనీస వేతనాలు సైతం అమలు చేయ టంలో నిర్లక్ష్యం వెంటాడుతోంది. పాలకుల వైఖరికి వ్యతిరేకంగా ఆందోళనల రూపంలో జిల్లాలో వందలాది మంది ఆశా కార్యకర్తలు ప్రధాన కూడళ్లలో తమ నిరసన గళం వినిపించారు.

కళాజాతాలో మాట్లాడుతున్న ఎఎస్‌పి శ్రీనివాస్

## సారా నిర్మూలనపై కళాజాత

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి

కొండెవరం శివారు శివాజీ వారి పాకల్లో శనివారం సారా రహిత గ్రామాలుగా తీర్చి దిద్దడానికి ప్రజల్లో చైతన్యం కల్పించడానికి అడిషనల్ ఎస్పీ పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసు కళాజాత అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సారా వ్యాపారం వదిలి పరివర్తనం చెందిన వారికి కలెక్టర్‌తో మాట్లాడి డిఆర్‌డిఏ ద్వారా 60 మందికి పైగా రుణాలు అందించా మన్నారు. జిల్లాలో ఐదుగురిని గుర్తించి వారికి ఉద్యోగ కల్పనా కల్పించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. సారా నిర్మూలనకు ప్రజలు కూడా భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి ఆకుల రామకృష్ణ పాల్గొన్నారు.

టిడిపి నాయకులతో పాదయాత్ర చేస్తున్న వరుపుల రాజా

## రోడ్డు నిర్మాణం కోరుతూ పాదయాత్ర

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రత్తిపాడు మండలంలో శిథిలావస్థకు చేరుకున్న రోడ్లను పునర్నిర్మించాలి అని కోరుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ వరుపుల రాజా ఆధ్వర్యంలో శనివారం టిడిపి శ్రేణులు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ రోడ్లపై ప్రయాణించడం ప్రమాదభరితంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. అనంతరం పాద యాత్ర ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామం నుండి శరభవరం వరకు ఏడు కిలోమీటర్ల మేర కొనసాగింది. పాదయాత్రలో మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామర్లకోట ఇన్‌చార్జి ఎంపిడిఒగా సాయిబాబు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

సామర్లకోట ఇన్‌చార్జి ఎంపిడిఒగా ఎంపిడిఒ కార్యాలయం ఎఒగా విధులు నిర్వహిస్తున్న విప్పర్తి వీర సాయిబాబును జిల్లా పరిషత్ సిఇఒ సత్యనారాయణ నియమించారు. ఈ మేరకు శనివారం ఎంపిడిఒ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపిడిఒగా ఎఒ సాయిబాబు పదవీ బాధ్యతలను చేపట్టారు. ప్రస్తుత ఎంపి డిఒ డి.శ్రీలలి సెలవులో ఉన్నారు. దాంతో పరిపాలన పరమైన ఇబ్బందులు తలెత్తడంతో ఎఒగా బాధ్యతలు నిర్వహిస్తున్న సాయిబాబును ఇన్‌చార్జిగా నియమించారు. సామర్లకోట మండలపరిషత్ ఇఒపిఆర్డీగా పనిచేస్తున్న హిమా మహేశ్వరిని ఇప్పటికే పెద్దాపురం ఇన్‌చార్జి ఎంపిడిఒగా నియమించగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ఉప సర్పంచ్ గొల్లపల్లిని పరామర్శిస్తున్న తోట రాంజీ

## ఉప సర్పంచ్ గొల్లపల్లికి రాంజీ పరామర్శ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం వెంకటకృష్ణరాయపురం గ్రామ ఉపసర్పంచ్ గొల్లపల్లి సర్వేశ్వరరావును మాజీ మంత్రి తోట నరసింహం తనయుడు తోట రాంజీ శనివారం కాకినాడ అమృత హాస్పిటల్ లో ఉన్న సర్వేశ్వరరావు పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉప సర్పంచ్ గొల్లపల్లి సర్వేశ్వరరావుతోట రాంజీ సర్వేశ్వర రావును పరామర్శించి ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా అమృత హాస్పిటల్ సిబ్బందితో సర్వేశ్వరరావు ఆరోగ్య పరిస్థితి పై మాట్లాడారు.

## ఉత్తమ ఫలితాలతో 'ఎస్ఆర్ఆర్' విద్యార్థులు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు 2022 లో జరిగిన ఆదికవి నన్నయ యూనివర్సిటీ 4వ సెమిస్టర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ వివిఎస్ చక్రవర్తి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ బిఎస్సిలో బి.ఖదీరాలుద్దీన్ 9.5 గ్రేడ్ మార్కులు, ఎం పూజిత వీరస్వామి 9.2 గ్రేడ్ మార్కులు సాధించారన్నారు. అలాగే బి కామ్ కంప్యూటర్స్‌లో ఎస్.లక్ష్మీ దుర్గ 8.46 గ్రేడ్ మార్కులు సాధించారన్నారు. ఎక్కువమంది విద్యార్థులు 9 కంటే ఎక్కువ గ్రేడ్ పాయింట్లు సాధించారన్నారు. బిఎస్సిలో 60 శాతం మంది, బీకాంలో 57 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. విద్యార్థులను కళాశాల చైర్మన్ కె.వి.ఆర్ మూర్తి, ప్రిన్సిపాల్ చక్రవర్తి, కళాశాల డైరెక్టర్లు అభినందించారు.

# వ్యవసాయ పనులు ముమ్మరం

ప్రజాశక్తి - మండపేట

రబీ సీజన్‌కు సంబంధించి వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. దమ్ములు, ఆకుమడుల పనుల్లో రైతులు బిజీగా ఉన్నారు. జిల్లాలో 1,93,238 ఎకరాల్లో వరి సాగు చేయడానికి రైతులు సన్నద్ధమైనట్లు వ్యవసాయ శాఖ జిల్లా అధికారి కాకి నాగేశ్వరరావు తెలిపారు. డిసెంబర్ నెలాఖరు నాటికి వరి నాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. దీని వల్ల మార్చి నెలాఖరు నాటికి వరి కోతలు పూర్తి చేయవచ్చన్నారు. అంతేకాకుండా మూడో పంటగా అపరాలు సాగు చేయడానికి వీలుంటుందన్నారు. ముదురుముళ్లు చేయడం వల్ల అప్పటి వరకూ చేలో పెరిగిన కలుపు మొక్కలు, పిచ్చిమొక్కలన్నీ కుళ్లి నాట్లు వేసే సమయానికి ఎరువుగా తయారవుతుందన్నారు. కలుపు శాతం తక్కువగా ఉన్న చేలల్లో ముదురుదమ్ము ఒక సారి వేసిన తరువాత సూపరేన్ వేస్తే అవి కుళ్లి సేంద్రియ ఎరువుగా మారి పటకు ఎక్కువ పోషకాలు అందుతాయని వివరించారు. వరి సాగులో ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు పాటించాలన్నారు. వారి సలహాలు, సూచనలతో పెట్టుబడులు తగ్గించుకుని తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించొచ్చన్నారు.

## నేరాలు ఘోరాలు

**లారీ బోల్తా : డ్రైవర్‌కు గాయాలు**

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం నీలాద్రి రావుపేట పరిధిలో పంట పొలాలకు వెళ్లే దారిలో సుద్ద క్వారీ లారీ అదుపు తప్పి పంట పొలాలలోకి బోల్తా పడింది. ఈ సంఘటనలో లారీలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈ విషయమై గండేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎటువంటి కేసు నమోదు కాలేదని పోలీసులు తెలిపారు.

**గాయపడిన వ్యక్తి మృతి**

ప్రజాశక్తి-అలమూరు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ పరిస్థితి విష మించడంతో శని వారం తెల్లవారు జామున మృతి చెందాడు. ఈ వివరాలను ఎస్ఐ ఎస్.శివప్రసాద్ వెల్లడించారు. ఈ నెల 11న గుర్తు తెలియని వ్యక్తి మూలస్థానం దుర్గమ్మ గుడి వద్ద జరిగిన లారీ ప్రమాదంలో గాయపడ్డాడు. అతనిని 108లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి అక్కడే చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. మృతుని వివరాలు తెలియాల్సి ఉందని ఎస్ఐ తెలిపారు. మృతునికి 35 ఏళ్ళ వయస్సు ఉంటుందన్నారు. రామనీలం రంగు ఫుల్ హాండ్స్ షర్ట్, నీలి రంగు జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడని, ప్రమా దానికి మూడు రోజుల నుంచి మూలస్థానం సెంటర్ వద్ద మతిస్థిమితం లేనివాడిగా తిరుగుతూ కనిపించినట్టు స్థానికులు తెలిపారు న్నారు. హిందీలో మాట్లాడుతూ ఉండేవాడన్నారు. ఆచూకీ తెలిసిన వారు 9440904849కు సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**లారీ ఢీకొని వృద్ధుని మరణం**

ప్రజాశక్తి-నిడదవోలు

మండలంలోని శెట్టిపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలో క్వారీ లారీ ఢీకొని వృద్ధుడు మృతి చెందినట్లు పట్టణ ఎస్ఐ నాగరాజు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం శెట్టిపేట గ్రామానికి చెందిన చిన్నం సుబ్బారావు (76) సైకిల్‌పై శనివారం ఉదయం నిడదవోలు మార్కెట్‌కు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా బ్రిడ్జి సమీపంలో వెనుక నుంచి తాడేపల్లిగూడెం వైపు వెళుతున్న క్వారీ లారీ ఢీకొట్టింది. దీంతో సుబ్బారావు తల నుజ్జునుజ్జయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు భాస్కరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సలహా మండలి చైర్మన్

## రైతులు బయో కల్చర్‌కు మారాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

బయో కల్చర్ వ్యవసాయం ద్వారా ప్రకృతిలో కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా, రైతులు శాశ్వత ఆరోగ్యాన్ని పొందవచ్చునని వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు అన్నారు. శనివారం వెలుగు కార్యాలయ భవనంలో రైతులకు నిర్వహించిన బయో కల్చర్‌పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. బయో కల్చర్ వ్యవసాయం తాను స్వయంగా పాటిస్తూ దిగుబడి పొందుతున్నానన్నారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లేలా సిబ్బంది రైతులను చైతన్యపరచాలన్నారు. రైతులు తమ వ్యవసాయ భూముల్లో కొంతమేర ప్రకృతి వ్యవసాయానికి కేటాయించాలని, తద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చని చెప్పారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ తాతారావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో భాగంగా భూమి బలాన్ని పెంపొందించడానికి రైతులు జీవన ఎరువులను పొలంలో ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సుధాకర్, రైతులు ముళ్లపూడి అమితానంద మురళీ, కుడప నారాయణరావు, కుడప దొరయ్య, కుడప రమేష్, కొరాడ సత్యనారాయణ, మండల రైతులు, ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ రామకృష్ణ, మండల వ్యవసాయ అధికారి ఎం.విశ్వనారాయణ, సబ్ డివిజన్ యాంకర్ భవాని, డిజిటల్ సురేష్, సత్యనారాయణ, పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి భరత్

## రాష్ట్రంపై వివక్ష చూపుతున్న కేంద్రం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

దేశంలో ఏ రాష్ట్రంపైనా చూపని వివక్ష, నిర్లక్ష్యాన్ని రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం చూపిస్తోందని, ఇది చాలా శోచనీయమని వైసిపి పార్లమెంటరీ విప్ వైఎస్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక వివిఎల్.పురం మార్గాని ఎస్టేట్ ప్రాంగణంలోని ఎంపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ భరత్ మాట్లాడారు. రెండు రోజుల క్రితం నిర్వహించిన లోకేసభ, శీతాకాల సమావేశాల్లో ఏపి అభివృద్ధి, రావలసిన నిధులు, ప్రత్యేక హోదా, ప్రత్యేక నిధులు తదితర అంశాలపై ప్రస్తావించిన విషయాలను ఎంపీ భరత్ వివరించారు. మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా విషయంలో కేంద్రం కావాలనే కుంటి సాకులు చూపిస్తున్నట్లు ఉందన్నారు. 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు ఏపికి ప్రత్యేక హోదా ఇవ్వవలెనంటున్న కేంద్రం దానికి గల కారణాలను పరిశీలించడం లేదన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వంలో 14వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు, అవి ఏ విధంగా దుర్వినియోగం అయ్యాయో అప్పటి టిడిపి ప్రభుత్వమే, ఈ పార్టీ నేతలను ప్రశ్నిస్తే తెలుస్తుందన్నారు. ఏపికి ప్రత్యేక హోదా, నిధులు ఇవ్వని కేంద్ర ప్రభుత్వం మరి 15వ ఆర్థిక సంఘం సిఫార్సులు ఎందుకు అమలు చేయలేకపోతోందని ప్రశ్నించారు. ఈ సమావేశంలో నగర పార్టీ అధ్యక్షుడు ఆశా శ్రీహరి, పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

## జగనన్న శాశ్వత భూ హక్కుపై అవగాహన

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలో తహశీల్దారు కార్యాలయంలో జగనన్న శాశ్వత భూహక్కు పథకంలో భాగంగా తహశీల్దారు ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండలంలోని సర్వేయర్లు వీఆర్వోలకు అవగాహన పరిశీలన ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో తహశీల్దార్ మాట్లాడుతూ భూహక్కు దారులను గుర్తించుట రికార్డులను సరిచేయుట ప్రభుత్వ భూములను అసైన్మెంట్ భూములను ఆక్రమణలను గురించి రికార్డులలోనమోదు భూ యజమాని గుర్తింపు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో ఓ సర్వే డి టి ఆనంద్ వీఆర్వోలు మండల సచివాలయం సర్వేర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

రాజానగరం : మండలంలోని కొత్త వెలుగుబంద గ్రామంలో శు క్రవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ఒక బాలుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మరుకుర్తి దుర్గా విశ్వేశ్వరరావు మోటారు సైకిల్‌పై వెలుతుండగా ఒక వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అతనికి తీవ్రగాయాలు కావడంతో చికిత్స కోసం ఆసుపత్రికి తరలించగా మృతి చెందాడు. బాలుడు పదో తరగతి చదువుతున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# అధికారులు అంకితభావంతో పని చేయాలి

ప్రజాశక్తి-గోపాలపురం

అధికారులు అంకితభావంతో పనిచేస్తూ ప్రజల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ సలహాదారు వచ్చంటి పెంటపాటి అన్నారు. డిసిసిబి ఛైర్ పర్సన్ జి.శాంతామణి అన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక సమావేశపు హాల్లో శనివారం నిర్వహించారు. ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండలంలోని ఆయా గ్రామానికి చెందిన ఎంపిటిసి సభ్యులు సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో పలువురు సర్పంచులు సభ్యులు మాట్లాడుతూ మండలంలో విద్యుత్ సమస్యలు అధికంగా ఉన్నాయని విద్యుత్ అధికారులు పరిష్కరించాలన్నారు. అలాగే కొన్నిచోట్ల లో వోల్టేజ్ ఉందని ఆక్వ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న ఇళ్ల స్థలాలకు సంబంధించి ఏ గ్రామంలో నివాసం ఉండే వారికి ఆ గ్రామంలోనే స్థలాలు ఇవ్వాలని, అలా కాకుండా ఐదుగురు వేరే గ్రామస్తులకు తమ గ్రామాల్లో స్థలాలు ఇవ్వడం ఏమిటని రాజంపాలెం గ్రామ సర్పంచ్ కురుకూరి ధనలక్ష్మి, కొవ్వూరుపాడు గ్రామ సర్పంచ్ చిలకా లక్ష్మణస్వామి ప్రశ్నించారు. ఈ సమావేశానికి తాహసిల్దార్ రాకపోవ డంతో ఈ సమస్యను ఎమ్మెల్యే తలారి వెంకటరావు దృష్టికి తీసుకెళ్లి ఆయన ద్వారా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకు వెళ్తామని ఎంపిపి సత్యనారాయణ అన్నారు. కరిచర్లగూడెం సర్పంచ్ బాషా మాట్లాడుతూ సచివాలయాల్లో నాయకులకు ఇవ్వవలసిన గౌరవం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సచివాలయాలకు ఇచ్చిన రూ.20 లక్షల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలని చెప్పడంతో గతంలో చేసిన పనులకు డబ్బులు రాక పోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని, కొత్తగా ఈ పనులు చేపట్టాలంటే కష్టం అని అన్నారు. కుక్కల బెడద అధికంగా ఉందని సమస్యను పరిష్కరించాలని చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం డివిజనల్

సమావేశంలో మాట్లాడుతున్న డిసిసిబి శాంతామణి

అభివృద్ధి అధికారి శాంతమణి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అవగాహన కల్పించి వారు సక్రమంగా వినియోగించుకునేలా చేయవలసినదిగా చూడాలన్నారు. ప్రభుత్వ గృహాలను సత్వరం నిర్మాణాలు చేపట్టేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి, ఆదిరాజ కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు, గోపాలపురం పంచాయితీ సర్పంచ్ పైడి శిరీష, సంజీవపురం సర్పంచ్ శ్రీరామమూర్తి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

# పెన్షన్ యజమాని భిక్ష కాదు.. హక్కు..

ప్రజాశక్తి-నల్లజర్ల, తాళ్లపూడి

పెన్షన్ అనేది యజమాని ఇచ్చే భిక్ష కాదు హక్కు అని మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఐవి.సత్యం అన్నారు. శనివారం స్థానిక సొసైటీ సమావేశ మందిరంలో నిర్వహించిన పెన్షనర్స్ డేలో ఆయన మాట్లాడుతూ సమగ్ర పెన్షన్ కోసం డిఎస్ నకారా సుప్రీంకోర్టులో పిల్ వేసి పెన్షన్ అనేది యజమాని ఇచ్చే భిక్ష కాదు హక్కు అని న్యాయమూర్తి వై.వి.చంద్ర చూడ్ తీర్పు ద్వారా సాధించారన్నారు. తొలుత నకారా, వై.వి.చంద్రచూడ్ చిత్రాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సీనియర్ పెన్షనర్స్ నెక్కలపూడి పుల్లయ్య వి.రుక్మిణీదేవిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు మహమ్మద్ అలీ సాహెబ్, మండల కార్యదర్శి ఉన్నమట్ల వెంకటేశ్వరరావు, కోశాధికారి ప్రభుదాసు, సెక్రటరీ బాలయ్య, సుంకర దత్తు శ్రీరామమూర్తి, ద్వారా పాల్గొన్నారు. పెన్షనర్స్ డే సందర్భంగా తాళ్లపూడిలో విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశం నిర్వహించారు. సంఘం అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో కరువు భత్యం



సమావేశంలో పాల్గొన్న నాయకులు

పెంపొందాలని, 70 సంవత్సరాలు దాటిన విశ్రాంత ఉద్యోగులకు క్వాంటం పెన్షన్ అమలు చేయాలని, డిఎ బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముగ్గురు విశ్రాంత ఉద్యోగులు హనుమంతు, జబ్బల సత్యనారాయణ (హెచ్‌ఎమ్) కె.శ్రీరామచంద్రమూర్తి, కె.ఆగ్నేసమ్మలను ఘనంగా సన్మానించారు.

**ప్రకటన**

మహారాష్ట్రీ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు, కాకినాడ

O.S. No. 973/2020

Between:

గోదావరి మల్టీ క్రెడిట్ మెక్ సొసైటీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్, మెయిన్ రోడ్, కాకినాడ తరఫున C.E.O. ...వాది

మరియు

తాటికొండ (యార్లగడ్డ) రాణి మరియు ఇతరులు ...ప్రతివాదులు

To,

D5 : యాదల లావణ్య కుమార్, S/o. సత్తిరాజు, వయస్సు 33 సం॥లు, డో.నెం. 16-42-32, ఇందిరా కాలనీ, సాంబమూర్తి నగర్, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా.

D6 : యాదల సత్య, W/o. లావణ్య కుమార్, వయస్సు 27 సం॥లు, డో.నెం. 16-42-32 ఇందిరా కాలనీ, సాంబమూర్తి నగర్, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా.

పై కేసులో వాదిగారి ద్వారా మీకు తేది 30-12-2022 శుక్రవారం ఉదయం గం. 10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనిచో మీ గైర్హాజరీలో కేసు విచారించి తీర్పు ఇవ్వబడును.

పి. రామచంద్రరావు

గెద్దాడ వెంకటేశ్వరరావు

ఆర్. రాజలింగేశ్వరరావు, అడ్వకేట్స్

కాకినాడ, తేది. 6-14-12-2022, సెల్: 9949722838

**పాస్‌పోర్టు పోయినది**

కొవ్వూరు, 22వ వార్డుకు చెందిన శిరికొండ బాబూరావు కుమారుడు శిరికొండ శ్రీనివాస్ అను నేను ఇండియన్ పాస్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ నుండి R2780047 నంబర్‌తో పాస్‌పోర్ట్ పొంది యున్నాను. ది.13-12-2022వ తేదిన సదరు ఒరిజినల్ పాస్‌పోర్ట్ జిరాక్స్ తీయించుట కొరకు నా ఇంటి వద్ద నుండి మోటార్ బైక్ పై మెయిన్ బజార్‌కు వెళ్ళు మార్గ మధ్యలో పడిపోయినది. ఈ పాస్‌పోర్ట్ దొరికిన వారు క్రింది చిరునామాకు సమాచారం ఇవ్వగలరు.

శిరికొండ శ్రీనివాస్,

తండ్రి: బాబూరావు, డో.నెం. 3-6-20, రామాలయం వీధి, బస్ స్టాండ్ రోడ్, కొవ్వూరు. సెల్: 98853 18998

మహారాష్ట్రీ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కాకినాడ

E.P. No.49/2022 in O.S.No.1205/2021

Between:

మేడిశెట్టి మనోజ్‌కుమార్ ...DHr

మరియు

అడపా ఉమా శంకర్ ...JDr

To: అడపా ఉమా శంకర్, S/o. సుధాకర్, వయస్సు 24 సం॥లు, సేల్స్ & సర్వీస్ బిజినెస్, R/o. డో.నెం. 1-10-1/3, కొండయ్యపాలెం, ఆయ్యన్నపేట ప్రక్కన, కాకినాడ.

పై కేసులో మీపై DHr ద్వారా దాఖలు చేయబడిన ఈ.పి. పై తేది 06-01-2023న హాజరు కావలెను. లేనిచో మీ గైర్హాజరీలో కేసు విచారించి తీర్పు ఇవ్వబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

పితాని శ్రీదేవి

DHr తరపు అడ్వకేట్

కాకినాడ, సెల్: 9000366667

**ప్రకటన**

తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి అర్బన్, రాజేంద్రనగర్, డోనెం. 51 కాపురస్తులు కొత్త సత్యనారాయణ గారు కుమారుడు కొత్త నాగ సుబ్రహ్మణ్యేశ్వర్ ...

పై ఆస్తిని కొనుగోలు చేయుటకు నేను ఒప్పందం చేసుకున్నాను. సదరు ఆస్తిపై ఎవరికైనా హక్కులు, అభ్యంతరాలు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినములలోగా తెలియపరచవలెను.

షెడ్యూలు ఆస్తి

కొత్త నాగ సుబ్రహ్మణ్యేశ్వర్

రాజమండ్రి 15-12-2022 సెల్:9000304500